అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మేడారానికి జీడబ్ల్యూఎంసీ సిబ్బంది

జెండా ఊపి బస్సులను ప్రారంభించిన మేయర్ గుండు సుధారాణి

పారిశుధ్య కార్మికుల బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న మేయర్ గుండు సుధారాణి

అక్షర దర్బార్, వరంగల్: మేడారం మహా జాతర సందర్భంగా పారిశుద్ధ్య సేవల నిర్వహణ కు బల్దియాకు చెందిన పారిశుద్ధ్య సిబ్బంది సోమవారం బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సందర్భం గా సిబ్బంది కోసం ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన బస్సులను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ప్రధాన కార్యాలయ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మేడారం మహా జాతర సందర్భంగా జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పారిశుధ్య సేవలు అందించడానికి బల్దియా నుంచి సిబ్బందిని పంపించడం ఆనవాయితీ గా వస్తుందని, ప్రజారోగ్య విభాగం నుంచి 550 మంది పారిశుద్ధ్య కార్మికులు, 30 మంది జవాన్లు, ఆరుగురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇద్దరు శానిటరీ సూప ర్వైజర్లు, చెత్త సేకరణ కోసం 30 స్వచ్ఛ ఆటోలు, మూడు ట్రాక్టర్లు, టిప్పర్, డోజర్, అర్బన్ మలేరియా నుంచి హెల్త్ ఇన్స్పెక్టర్, ఐదుగురు హెల్త్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ విభాగం నుంచి ఈఈ, డీఈలు, ఏఈలు వెళ్తున్నారు. పారిశుద్ధ్య సేవలు, తాగునీటి సరఫరా పర్యవేక్షణ కోసం వింగ్ అధికారులు 5 రోజుల పాటు అక్కడే అందుబాటులో ఉంటారని, బల్దియా నుంచి వెళ్లే ఉద్యోగులు,సిబ్బంది కోసం మేడారంలో ప్రత్యేకంగా వసతి, భోజనం అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని,అందుకు సంబంది చిన వంట సామాగ్రిని ఇక్కడి నుండే పంపిస్తున్నట్లు మేయర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎంహెచ్వో రాజేష్, శానిటరీ సూపర్వైజర్లు సాంబయ్య, నరేందర్, భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి

పదవుల కోసం
పార్టీ మారలే..

- పరకాల అభివృద్ధే ధ్యేయం..
- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

అక్షర దర్బార్, పరకాల : పదవుల కోసం పార్టీ మారలేదని, పరకాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరానని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. సోమవారం పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొలుగూరి భిక్షపతి మాట్లాడు తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు న్యాయం చేస్తు న్నాడని, అందుకోసమే నాతోపాటు తెలంగాణ ఉద్యమకారులం దరూ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మాజీ ఎంపీపీలు ఒంటేరు రామ్మూర్తి, పాపుశెట్టి సుకన్య ,లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పూజారి సాంబయ్య, కాంగ్రెస్ సేవాదల్ సభ్యుడు బొచ్చు చెందర్, చిన్నాల గోపీనాథ్, పట్టణ కమిటీ ఉపా ధ్యక్షులు ఒంటేరు శ్రవణ్, సుర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అధికారులకు
ఆత్మీయ వీడ్కోలు

అధికారులను సన్మానిస్తున్న కలెక్టర్

అక్షర దర్బార్, హనుమకొండ : హనుమకొండ జిల్లాలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్, డీపీవో జగదీశ్వర్, డీటీసీ పురుషో త్తంలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. సోమవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బదిలీపై వెళ్లిన జిల్లా అధికారులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో ఎన్నో ప్రతిష్టా త్మక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో అధికారుల కృషి మరువలేనిదని అన్నారు. బదిలీ అయిన అధికారులు విధినిర్వహణలో ఉత్తమ పనితీరుతో మంచి గుర్తింపును పొందారని అభినందించారు. ఆయా జిల్లాల్లోనూ ఉత్తమ పనితీరును కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ మహేందర్ జీ మాట్లాడుతూ బదిలీ అనేది సహజమని, జిల్లా అధికారులుగా ఉత్తమ సేవలను అందించారని పేర్కొన్నారు. కలిసి పని చేయడం సంతోషమని తెలిపారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన అధికారులు శ్రీనివాస్ కుమార్, జగదీశ్వర్, డీటీసీ పురుషోత్తం అధికారులుగా తమ విధి నిర్వహణ అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, జెడ్పీ సీఈవో విద్యాలత, ఆర్డీవో రమేష్, జిల్లా అధికారులు రాంరెడ్డి, మాధవీలత, చంద్రశేఖర్, హరి ప్రసాద్, అశోక్ కుమార్, శంకరయ్య, మధురిమ, నాగేశ్వర్ రావు, సత్యనారాయణ రెడ్డి, వెంకట నారాయణ, వసంత లక్ష్మి, నీరజ, సత్యనారాయణ, భగవాన్ రెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒకే వ్యక్తికి నాలుగు ఉద్యోగాలు

అక్షర దర్బార్, నెక్కొండ : ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓ యువకుడు ఏకంగా నాలుగు ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించుకున్నాడు.. వివరాల్లోకి వెళ్తే నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన గడ్డం వేణుగోపాల్ కుమారుడు గడ్డం రంజిత్ బీటెక్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నాడు. ఈ క్రమంలో ప్రభుత్వం విడుదల చేసిన పలు ఉద్యోగాల నోటిఫికేషన్లకు ప్రవేశ పరీక్ష రాసిన రంజిత్ ఇంజనీరింగ్ విభాగంలో రైల్వే టెక్నీషియన్ ఉద్యోగంతో పాటు ఎక్సైజ్ కానిస్టేబుల్, జూనియర్ అసిస్టెంట్, టౌన్ ప్లానింగ్ లో ఇలా ఏకంగా నాలుగు ఉద్యోగాల్లో అర్హత సాధించాడు. కాగా, అత్యంత ప్రతిభ కనబర్చిన రంజిత్ సూరిపల్లి గ్రామస్తులు, అధి కారులు, గురువులు, స్నేహితులు అభినందించారు.

లోక్ సభ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల అధికారి
- పాల్గొన్న కలెక్టర్లు అధికారులు

అక్షర దర్బార్, హనుమకొండ : హైదరాబాద్ లోని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యా లయంనుండి ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసే అంశం, ఓటరు గుర్తింపు కార్డుల ప్రింటింగ్, పంపిణీ, రాబోయే పార్లమెంట్ ఎన్ని కలలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అన్ని వర్గాల ఓటర్లను ఎన్నికలలో భాగస్వామ్యం చేయడం, ఓటర్లను ఓటు వేయించడం, పట్ట భద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ, తదితర అంశాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కలెక్టర్లతో చర్చించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు ఎల్. రమేష్, కె. శ్రీనివాస్, స్వీప్ నోడల్ ఆఫీసర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఎం. హరిప్ర సాద్, తహసీల్దార్లు విజయ్ కుమార్, భాస్కర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాద్ రావు, నాయబ్ తహసీల్దార్లు సంతోష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు